క్లుప్తంగా

అయ్యప్పస్వామి సేవలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

సదుం: మండలంలోని ఎర్రాతివారిపల్లె కోటమల్లై అయ్యప్పస్వామి ఆలయాన్ని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. భక్తులతో ముచ్చటించారు. భక్తులతో కలసి అన్న ప్రసాదం స్వీకరించారు.

'జగనన్నకు చెబుదాం' వాయిదా

చౌడేపల్లె: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో బుధవారం నిర్వహించాల్సిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేసినట్టు ఎంపీడీఓ సుధాకర్, తహసీల్దార్ మాధవరాజు తెలిపారు. తిరిగి ఎప్పుడు నిర్వహిస్తారనేది జిల్లా ఉన్నతాధికారుల నుంచి సమాచారం వచ్చాక చెబుతామన్నారు.

విద్యార్థులకు హాకథాన్ టెక్నికల్ కాంపిటీషన్

గంగవరం: మండలంలోని మదర్‌థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యార్థులకు వెబ్ డిజైనింగ్ అండ్ డెవలప్‌మెంట్‌పై బెంగళూరు ఎయిర్ బ్యాక్‌లాబ్స్ సంస్థ శిక్షణ ఇచ్చినట్టు కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు మంగళవారం తెలిపారు. శిక్షణానంతరం నిర్వహించిన హాకథాన్ టెక్నికల్ కాంపిటీషన్‌లో 116మంది బీటెక్ విద్యార్థులు పాల్గొన్నారని, మొత్తం 19 జట్లు ఇందులో పాల్గొన్నట్టు చెప్పారు. గెలుపొందిన మూడు జట్ల విద్యార్థులకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో చైర్మన్ సునీల్, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి, ఎయిర్ బ్యాక్‌లాబ్స్ సంస్థ సీఈఓ విజయపవన్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలని ర్యాలీ



చిన్నారులతో ర్యాలీ చేస్తున్న కౌన్సిలర్ సాజిదాబేగం

పుంగనూరు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కౌన్సిలర్ సాజిదాబేగం కోరారు. మంగళవారం స్థానిక రహమత్‌నగర్ పాఠశాల టీచర్లు, విద్యార్థులు మొక్కలు నాటాలని ర్యాలీ చేశారు.

మృతురాలి కుటుంబానికి సాయం



నగదు అందజేస్తున్న నాయకులు

శాంతిపురం: పంచాయతీ కేంద్రమైన కర్లగట్టలో మంగళవారం మృతి చెందిన వెంకటమ్మ(65) కుటుంబానికి ఎమ్మెల్సీ భరత్ రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. స్థానిక ఎంపీటీసీ చలం ద్వారా నగదును మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. మాజీ ఎంపీటీసీ సంపంగి, నాయకులు వెంకటప్ప, వేలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

సదుం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 53 మంది విద్యార్థులకు కళ్లద్దాలను బుధవారం పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఇటీవల విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు చేశారు. దృష్టి లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించారు. వారికి కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ మెడికలాఫీసర్ డాక్టర్ పుష్పకుమారి, హెచ్ఎం సుబ్రమణ్యం, ఆప్తమాలజిస్ట్ నరసింహులు, హెల్త్ సూపర్‌వైజర్లు నీలకంఠ, ఉదయభాస్కర్, సీహెచ్ఓ శ్రావణి పాల్గొన్నారు.

హాస్టళ్ల పరిశీలన

సదుం: విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డివిజనల్ సబ్ యూనిట్ ఆఫీసర్ విద్యాసాగర్, చెరకువారిపల్లె పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ గిరీష వార్డెన్లకు సూచించారు. ఈ విషయమై మంగళవారం నోటీసులు అందజేశారు. పీహెచ్‌సీ పరిధిలోని పలు ప్రభుత్వ హాస్టళ్లను వారు పరిశీలించారు.హెల్త్ సూపర్‌వైజర్లు నీలకంఠ, ఉదయభాస్కర్, సీహెచ్ఓ శ్రావణి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం



సిమెంటు రోడ్డు పనులను పరిశీలిస్తున్న దుర్గ

రామకుప్పం: మండలంలోని పెద్దతండా పంచాయతీ సోమ్లానాయక్ తండాలో రూ.5.50 లక్షలు జీజీఎంపీ నిధులతో స్థానిక సర్పంచ్ మోహన్‌నాయక్ సిమెంటు రోడ్డు పనులు ప్రారంభించారు. ఎమ్మెల్సీ భరత్ సోమ్లానాయక్ తండాలో పర్యటించినప్పుడు గ్రామస్తులు సీసీ రోడ్డు వేయించాలని కోరారు. స్పందించిన ఆయన నిధులు మంజూరు చేయించారు. మంగళవారం సిమెంటు రోడ్డు పనులను ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ పరిశీలించారు. అలాగే వీర్నమల పంచాయతీలో పసుపు, కుంకుమ, చీర ఇచ్చి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని మహిళలకు వివరించారు. ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ నితిన్‌రెడ్డి, కో-కన్వీనర్ చంద్రారెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, బోర్‌వెల్ చెంగారెడ్డి పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి

- కరోనా విపత్తులో కుప్పం వైపు చూడని చంద్రబాబు
- జగనన్న చేసిన అభివృద్ధిని చూసి ఆదరించండి
- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో చిత్తూరు ఎమ్మెల్సీ భరత్



జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం రూరల్: నాలుగున్నరేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు అందించిన సంక్షేమ పథకాల ఫలాలు చూసి మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కుప్పం మండలం వెండుగంపల్లెలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. సచివాలయంలో పంచాయతీ ప్రగతి బోర్డు, జెండా ఆవిష్కరణ అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కరోనా విపత్తు సమయంలో కూడా దేశం గర్వించేలా ముఖ్యమంత్రి వివిధ సంక్షేమ పథకాలను అమలు చేసి, బడుగు, బలహీన వర్గాలు, మహిళల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తికి మరో అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధితో పరుగులు తీయిస్తారని ఘంటాపథంగా చెప్పారు. కుప్పంలో తాను స్థానికంగానే ఉంటూ పార్టీ శ్రేణులతో కలిసి ప్రజలకు సేవ చేస్తున్నట్టు చెప్పారు. తన దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఇక, 35 ఏళ్లుగా కుప్పం ఓట్లతో గెలుస్తూ 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు కరోనా సమయంలో పూర్తిగా ముఖం చాటేశారని, కుప్పంకు శాశ్వత సాగు, తాగునీరు ఎందుకు తేలేకపోయారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల ముందు మరో అవకాశం ఇవ్వాలని అడగడం సిగ్గుగా లేదా? అని తెలుగుదేశం పార్టీని ప్రశ్నించారు. త్వరలో హంద్రీ-నీవా జలాలు కుప్పం రానున్నాయని, సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. జగనన్న సుపరిపాలనలో ఎంతో మేలు పొందినట్టు భావిస్తే వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కల్లబొల్లి మాటలు చెప్పే వారిని నమ్మరాదని పిలుపునిచ్చారు. పార్టీ మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్, స్థానికులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

భరత్‌ను ఆశీర్వదించండి



చీరలు అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ

శాంతిపురం: కుప్పం నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తున్న ఎమ్మెల్సీ భరత్‌ను ఆశీర్వదించాలని ఆయన సతీమణి దుర్గ కోరారు. మంగళవారం ఆమె ఎంకె.పురం పంచాయతీలో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి మహిళలకు చీర, గాజులు, పసుపు-కుంకుమలను అందజేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి పథకం, కార్యక్రమం ప్రజలకు అందేలా చూస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గజ్జల మోహన్, ఎంపీటీసీ లోకనాథరెడ్డి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమ్మ, నాయకులు గజ్జల రమేష్, భాస్కర్, చంద్రప్ప, అల్లాం పాల్గొన్నారు.

నాటిన మొక్కలు కనిపించలేదట!



ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదికలో విచారణ చేస్తున్న జిల్లా అధికారులు

- ఉపాధి పనుల వివరాల సమాచార బోర్డుల్లేవ్
- బిల్లులయ్యాక కనిపించని కందకాలు
- మస్టర్‌లో సంతకాలు లేకనే చెల్లింపులు
- ఒంటరి మహిళలకు వితంతు పింఛన్లు
- ఉపాధి హామీ సామాజిక తనిఖీలో బట్టబయలు

పలమనేరు: ఉపాధి హామీ పథకం కింద పలమనేరు మండలంలోని పలు పంచాయతీల్లో రైతులు నాటిన మొక్కలు, రోడ్డుకిరువైపులా అవెన్యూ ప్లాంటేషన్‌లో 40శాతం మొక్కలు లేవని సామాజిక తనిఖీ బృందం వెల్లడించింది. రైతుల పొలాల్లోని కందకాలను పూడ్చేయడంతో అవి కనిపించలేదు. రికార్డులో రోజాతోట ఉంటే పొలంలో మల్బరీ ఉందని గుర్తించారు. మస్టర్‌లో సంతకాలు లేకనే కొందరు ఎఫ్ఏలు బిల్లులిచ్చినట్టు తేల్చారు. ఒంటరి మహిళలకు సైతం జరావారిపల్లె పంచాయతీలో వితంతు పింఛన్లు ఇస్తున్నట్టు విచారణ బృందం తేల్చింది.

ఉపాధి హామీలో రూ.3.57 కోట్ల పనులకు సోషల్ ఆడిట్

మండలంలోని పది పంచాయతీల్లో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి 31 వరకు మొత్తం 1061 పనులను ఉపాధి హామీ కింద చేశారు. ఇందుకోసం రూ.3.57 కోట్లను, అలాగే పంచాయతీ రాజ్‌శాఖకు సంబంధించి మొత్తం 17 పనులకు రూ.1.50 కోట్లను ఖర్చు చేశారు. వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందం ఆయా పంచాయతీల్లో పనులను పరిశీలించి రికార్డులను తనిఖీ చేసింది. ఆపై ఆయా పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించి నివేదికను తయారు చేసింది. దీనిపై 17వ సామాజిక తనిఖీ విచారణ బహిరంగ సభ స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ విచారణకు డ్వామా పీడీ గంగాభవాని, జిల్లా విజిలెన్స్ అధికారిణి భాగ్యలక్ష్మి, ఈజీఎస్ అంబుడ్స్‌మెన్ పద్మలత, డీఆర్‌డీఏ పింఛన్ల ఇన్‌చార్జి రవి, ఎంపీడీఓ విద్యాసాగర్, స్థానిక ఏపీఓ పుష్పలత, ప్రజాప్రతినిధులు విశ్వనాథరెడ్డి, రంగన్న, సర్పంచులు తిరుమలేష్, జగన్‌మోహన్‌రెడ్డి, మునస్వామి తదితరులు హాజరయ్యారు.

మొక్కుబడిగా విచారణ

ఆయా పంచాయతీల్లో అక్రమాలను సామాజిక తనిఖీ బృందం వెల్లడించినప్పటికీ అధికారులు విచారణ మొక్కుబడిగా చేశారు. "మొక్కలు కనిపించలేదా? అయితే నాటి చూపించండి.. కందకాలు పూడ్చేశారా? అయిరే మళ్లీ తవ్వండి.. అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు రోడ్డు విస్తరణ పనుల్లో తొలగించారా? అయితే ఓకే".. ఇదీ అధికారుల ప్రసంగం. ఇక మస్టర్‌లో సంతకాలు లేకుండా పేమెంట్స్ ఎలా ఇచ్చారంటే కూలీలు మళ్లీ సంతకాలు చేశారని ఫీల్డ్ అసిస్టెంట్ల సమాధానానికి సైతం సరేనన్నారు. దీంతో అక్రమాలు కేవలం వేలల్లోనే జరిగినట్టు తేల్చారు. రికవరీలు లేకుండా, ఉపాధి సిబ్బందిపై ఎలాంటి చర్యలు లేకుండానే ఈ సామాజిక తనిఖీని ముగించారు.

ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

శాంతిపురం : బెంగళూరులో నిర్వహించిన రీజినల్ మేళాలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు ప్రిన్సిపల్ మురళీకృష్ణారెడ్డి తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన 'మెడికో డోసెట్ బాక్స్'కు కాంస్య పతకం లభించిందన్నారు. అగస్త్యా ఫౌండేషన్ గైడ్ దేవి పర్యవేక్షణలో 9వ తరగతి విద్యార్థులు నాగచక్రధర్, గౌతంరెడ్డి ఈ ప్రాజెక్టును రూపొందించారని చెప్పారు.

ప్రజా వినతుల పరిష్కారానికి ప్రాధాన్యం

- జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

పలమనేరు: మున్సిపాలిటీకి సంబంధించి ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన చైర్‌పర్సన్ ప్రాధాన్యత ఇవ్వాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బందితో మాట్లాడారు. ముఖ్యంగా ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి సంబంధించి అర్జీలపై ఓ రిజిస్ట్రర్‌ను నిర్వహిస్తూ, ఆయా శాఖల ద్వారా అవి పరిష్కారమయ్యాయా? లేదా? అని నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పలమనేరు ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, పట్టణ మాజీ కన్వీనర్ మండీ సుధా, మున్సిపల్ వైస్ చైర్మన్ రాగిపాళెం రవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు సిద్ధమవుతున్న చౌడేపల్లె

చౌడేపల్లె: అండర్-17 కబడ్డీ రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఉన్నత పాఠశాల క్రీడామైదానాన్ని సిద్ధం చేసేపనిలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. క్రీడా మైదానంలో బాలురు, బాలికల జట్లకు రెండేసి చొప్పున నాలుగు కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు మంగళవారం రాష్ట్ర కబడ్డీ సంఘం అధ్యక్షుడు రామచంద్ర తెలిపారు. మట్టిని తోలి కోర్టులను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఫ్లడ్ లైట్లు అమర్చుతున్నారు. ఈ క్రీడా పోటీలకు ఉమ్మడి రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి క్రీడాకారులు రానున్నట్టు చెప్పారు. ప్రేక్షకులు ఈ పోటీలను వీక్షించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఏర్పాట్లను వైఎస్సార్ సీపీ చిత్తూరు, రాజంపేట పార్లమెంటరీ యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు, సర్పంచ్ వరుణ్ భరత్, పీడీలు వెంకటేష్, నితిన్, పూర్వ విద్యార్థులు పిల్లారి జీవన్ ప్రకాష్, కడియాల మహేష్‌బాబు పర్యవేక్షించారు.

స్టార్టర్, కేబుల్ చోరీ

పెద్దపంజాణి: మండలంలోని శంకర్రాయలపేటకు చెందిన ప్రభుత్వ మంచినీటి సరఫరా బోరు మోటర్ స్టార్టర్, కేబుల్ వైరు చోరీకి గురైందని సర్పంచ్ హరినాథ్ చెప్పారు. సోమవారం రాత్రి దొంగలు రూము తాళాలు పగులగొట్టి వాటిని చోరీ చేసినట్లు మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులకు సర్పంచ్ ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన వాటి విలువ సుమారు రూ.20 వేలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

జాబ్ కార్డు కుటుంబాలకు 150 రోజుల పని

పెద్దపంజాణి: జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికీ ఉపాధి హామీ పథకంలో 150 రోజులు పనులు కల్పిస్తామని డ్వామా పీడీ గంగా భవాని అన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనం ఆవరణలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. 2022-2023వ ఆర్థిక సంవత్సరంలో చేసిన 1,503 పనులకు గాను వేతనాలకు రూ 5.11 కోట్లు, మెటీరియల్‌కు రూ.1.94 కోట్లు ఖర్చు చేశారు. ఈ పనులను 10 రోజుల పాటు సామాజిక తనిఖీ బృందం గ్రామస్థాయిలో రికార్డుల ఆధారంగా పరిశీలించింది. పలు లోటుపాట్లను గుర్తించి సిబ్బందికి రూ 6363 జరిమానా విధించారు. సమావేశంలో పీడీ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద రైతులు పండ్లతోటలు, మునగచెట్లు పెంపకం చేపట్టవచ్చన్నారు. కరువు మండలం దృష్ట్యా ప్రభుత్వం కూలీలకు వంద రోజులతో పాటు అదనంగా మరో 50 రోజులు పనులు కల్పించేలా చర్యలు తీసుకుందని, దీనిని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించి అధిక సంఖ్యలో ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీవీఓ భాగ్యలక్ష్మి, అంబుడ్స్ పర్సన్ పద్మజ, ఏపీఎల్ఓ రవి, ఎస్ఆర్పీ డీఎన్.రాజు, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప, వైస్ ఎంపీపీ జీడీ బాబు, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగా రెడ్డి, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, నాయకులు రాజా రెడ్డి, క్రిష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఎంపీపీ పురుషోత్తం రెడ్డి

రొంపిచెర్ల: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది విజయవంతం చేయాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ, ఐదు రోజుల పాటు 8 గ్రామ సచివాలయల పరిధిలో వాలీబాల్, క్రికెట్, ఖో-ఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ మొదలైన ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. 15 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చన్నారు. ఆటలలో పాల్గొనే వారి పేర్లను వలంటీర్లు సేకరించాలన్నారు. ఈ ఆటలలో సచివాలయ సిబ్బంది ఎవరు పాల్గొనరాదన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, డీటీ లోకేష్, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచులు నాగిరెడ్డి, జీవలత, సుధారాణి, హేమలత, వైఎస్సార్‌సీపీ నాయకులు కరీముల్లా, కోటా వెంకటరమణ, బాలాజీ, రామ నారాయణ రెడ్డి, అమరనాథరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుకు గుణపాఠం చెప్పండి



పుంగనూరు: బండ్లపల్లెలో సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు



సోమల: నెల్లిమందలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న పెద్దిరెడ్డి



సదుం: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



పులిచెర్ల : దిగువపోకలవారిపల్లె సచివాలయంలో..



పలమనేరు : ప్రజలకు కలిగిన లబ్ధిని వివరిస్తున్న కౌన్సిలర్ నయాజ్



పెద్దపంజాణి: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ జీడీ బాబు, కన్వీనర్ బాగారెడ్డి



వి.కోట : మాట్లాడుతున్న పీఎన్ నాగరాజు

పుంగనూరు: మంచి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ, ప్రజలను దగా చేస్తున్న చంద్రబాబునాయుడుకు గుణపాఠం చెప్పాలని బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి కోరారు. మంగళవారం సాయంత్రం బండ్లపల్లెలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్‌తో కలసి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గ్రామ కూడలిలో పార్టీ జెండా ఎగురవేశారు. సచివాలయంలో డిజిటల్ బోర్డు ఆవిష్కరించి, కరపత్రాలు పంపిణీ చేసి నాగరాజారెడ్డి మాట్లాడారు. పేదల సంక్షేమానికి పట్టం కట్టిన ముఖ్యమంత్రిని తిరిగి రెండవసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సర్పంచ్ సునీత, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు జయరామిరెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, గురివిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నెల్లిమందలో..

సోమల: అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కుల, మత,పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నెల్లిమంద గ్రామ సచివాలయ పరిధిలో పార్టీ మండల కన్వీనర్ గంగాధరం, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ సంక్షేమ పథకాల పథకాల ద్వారా రూ.26.85 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అనంతరం సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, సర్పంచ్ చంద్రకళ, వైస్ ఎంపీపీలు సయ్యద్ బాషా, ప్రభాకర, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, పలువురు నేతలు, సోషల్ మీడియా నియోజకవర్గ కో-కన్వీనర్ షేక్ బాషా, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

చెరుకువారిపల్లెలో..

సదుం: నిరుపేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప అన్నారు. మండలంలోని చెరుకువారిపల్లె సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. సర్పంచులు అనితాకుమారి, ఐశ్వర్య, సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, నాయకులు శివారెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సుపరిపాలన

పులిచెర్ల(కల్లూరు): రాష్ట్రంలో సుపరిపాలన జగనన్నతోనే సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ అన్నారు. మండలంలోని దిగువ పోకలవారిపల్లె సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డితో కలిసి ఆయన నిర్వహించారు. ప్రజలకు చేకూరిన లబ్ధి గురించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా ఎంపీటీసీ పోకల చంద్ర, సర్పంచులు పోకల ఉమాదేవి, సరోజమ్మ, నాయకులు మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, దామోదర్, ప్రభాకర్, గంగయ్య, దామోదర్‌రెడ్డి, సురేష్, చంగల్‌రాయులు తదితరులు పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని రంగాపురం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆ వార్డు కౌన్సిలర్ నయాజ్ సచివాలయ పరిధిలో ప్రభుత్వం ద్వారా ప్రజలకు కలిగిన మేలును వివరించారు. రంగాపురం సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు డీబీటీ, నాన్ డీబీటీల ద్వారా రూ.19.16 కోట్లు అందించినట్టు చెప్పారు. సచివాలయ సిబ్బంది, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే జగనన్నే రావాలి

పెద్దపంజాణి: రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి సీఎం కావాలని వైస్ ఎంపీపీ జీడీ బాబు అన్నారు. మండలంలోని రాజుపల్లె సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగా రెడ్డితో కలసి నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సీఎం జగనన్నకు మరోసారి మద్దతు ఇవ్వాలని కోరారు. సర్పంచ్ నర్మద, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, పార్టీ నాయకులు శంకర్ రెడ్డి, నగేష్ రెడ్డి, క్రిష్ణప్ప, రమేష్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

భారత్‌నగర్‌లో..

వి.కోట: గతంతో పోల్చితే జగనన్న ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఎంతగానో మేలు జరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని మరోసారి జగనన్నను సీఎంగా గెలిపించుకుందామని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎన్ నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పీఎస్ లక్ష్మి ఆధ్వర్యంలో భారత్‌నగర్ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగరాజు మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వి.కోట మండలం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. కేవలం భారత్‌నగర్ సచివాలయ పరిధిలో నాడు-నేడు, రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.17,53,27,681 వ్యయం చేసిందన్నారు. వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్ , వైస్ సర్పంచ్ అక్మల్, నాయకులు హరి, ఎంపీడీఓ మహ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ..గడపకూ వస్తాం



మహిళలతో మాట్లాడుతున్న చైర్మన్ సుధీర్

కుప్పం: మున్సిపాలిటీలో ప్రజా సమస్యలు పరిష్కరించి సమస్యలు లేని మున్సిపాలిటీగా కుప్పాన్ని తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు. మంగళవారం 22వ వార్డులో వార్డు బాట కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌పీ రోడ్డు, పైబాట, గుడుపల్లె రోడ్డు ప్రాంతాలో ఆయన పర్యటించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 'ప్రతి ఇంటికీ..ప్రతి గడపకూ వస్తాం... మీ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం' అని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం జగన్ మోహన్ రెడ్డి కుప్పంను మున్సిపాలిటీ చేశారని, అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.66 కోట్లు సైతం విడుదల చేశారన్నారు. కుప్పాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం, మంత్రి పెద్దిరెడ్డి ఎంతో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు.

సీసీ రోడ్డు, మురుగు కాలువలే సమస్య

హెచ్‌పీ రోడ్డు, పైబాట, గుడుపల్లె రోడ్డు , కృష్ణార్జున కాలనీ ప్రాంతాల్లో సీసీ రోడ్డు, మురుగునీటి కాలువలే తీరని సమస్యలని, దీంతో పాటు తాగునీటి సరఫరాలో సమస్యలు ఉన్నట్లు మహిళలు తెలిపారు. దీనిపై చైర్మన్ స్పందించారు. పనులకు అంచనాలు సిద్ధం చేసి పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వార్డు ఇన్‌చార్జి అరుల్, కౌన్సిలర్లు మోహన్ రాం, సయ్యాద్ ఆలీ, రాజ్‌కుమార్, గణపతి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ తెలుగులోనే మాట్లాడాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్

పుంగనూరు: తెలుగు గడ్డపై పుట్టిన మనం తెలుగుభాషలో మాట్లాడుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. తెలుగుభాష వాడుకపై మంగళవారం స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు సాహితీ సమాఖ్య విద్యార్థులకు సదస్సు నిర్వహించింది. ప్రిన్సిపల్ మాట్లాడారు. తెలుగు భాషాభివృద్ధికి గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి ఎనలేని సేవలు అందించారని స్మరించారు. తెలుగుభాష మాధుర్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి, మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్య క్రమంలో భాషాభిమానులు భక్తవత్సలం, జయరామిరెడ్డి, విశ్రాంత పండితులు గంగులమ్మ, రెడ్డె ప్పరెడ్డి, ద్వారకమ్మ, సీతాపతిరాజు పాల్గొన్నారు.

పరీక్షలకు సన్నద్ధంగా ఉండాలి

స్థానిక శుభారాం డిగ్రీ కళాశాలలో మంగళవారం బిట్ బూట్ క్యాంప్ నిర్వహించారు. ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పరీక్షలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఏ.జశ్వంత్, శ్రావణ్‌కళ్యాణ్, హేమంత్, సైదాబాను క్యాంపులో ఎంపికయ్యారు.

సబ్‌ట్రెజరీ కార్యాలయంలో వసతుల పరిశీలన



పరిశీలిస్తున్న డీడీ రామచంద్ర

పలమనేరు : స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో వసతులను డిప్యూటీ డైరెక్టర్ ఎం.రామచంద్ర మంగళవారం పరిశీలించారు. బ్రిటీష్‌కాలం నాటి పాత భవనం నుంచి ఇటీవలే అద్దె భవనంలోకి సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని మార్చారు. ఈ నేపథ్యంలో కొత్త భవనంలో సౌకర్యాలు, భద్రతను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏటీఓ బీపీ హరినాథ్, ఎస్టీఓ మునికృష్ణ పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో ప్రహరీ గోడ ధ్వంసం



పులిచెర్ల (కల్లూరు): మండలంలోని కల్లూరు బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడను మంగళవారం వేకువజామున ఏనుగులు ధ్వంసం చేశాయి. అలాగే ఫెన్సింగ్, నీటితొట్టెను నాశనం చేశాయి. ఘటనాస్థలాన్ని ఎంఈఓలు సిద్దరామయ్య, తాతయ్య, ఈఓ యుగంధర్ పరిశీలించారు.